

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, KHAMMAM, WARANGAL, KARIMNAGAR, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, MAHABUBNAGAR, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

16-3-2023 గురువారం సంపుటి : 29 సంచిక : 44, పేజీలు : 8+16 వెల : 6.50


కంటోన్మెంట్ పరిధిలోని 35 వేల ఓట్ల తొలగింపు అక్రమం
-మంత్రి కెటిఆర్

3లో

లీక్‌లపై విచారణ ముమ్మరం

# ఎఇ పరీక్ష రద్దు

## 5న రాసిన 55 వేల మంది అభ్యర్థులు

## పేపర్ లీక్ కావడంతో రద్దు చేసిన టిఎస్‌పిఎస్సీ

## త్వరలో మళ్లీ నిర్వహించనున్న అధికారులు



టిఎస్‌పిఎస్సీ కార్యాలయం వద్ద బుధవారం ఆందోళన జరుపుతున్న ఎబివిపి కార్యకర్తలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి15:** పేపర్ లీకేజీ వ్యవహారం నేపథ్యంలో టిఎస్‌పిఎస్సీ కీలక నిర్ణయం తీసుకుంది. అసిస్టెంట్ ఇంజినీర్(ఏఈ) పరీక్షను రద్దు చేస్తున్నట్లు ప్రకటించింది. ప్రభుత్వ విభాగాల్లో 837 అసిస్టెంట్ ఇంజనీర్(ఏఈ) పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబర్‌లో నోటిఫికేషన్ వెలువడింది. ఈనెల 5న టిఎస్‌పీఎస్సీ రాతపరీక్ష నిర్వహించింది. అయితే,పరీక్షకు రెండు రోజుల ≫2

## లీక్‌ల వెనుక భారీ కుట్ర!

### ఎఇ పరీక్ష ప్రశ్న పత్రం కాజేసి నిందను మహిళా ఉద్యోగిపై మోపిన ప్రవీణ్

### తనిఖీల్లో గోల్‌మాల్ బట్టబయలు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టిఎస్‌పిఎస్‌సి) పరీక్షల ప్రశ్నా పత్రాల గోల్‌మాల్ వెనుక పెద్ద కుట్ర వున్న విషయం వెలుగు చూసింది. ఇప్పటి వరకు అందరు అనుకుంటున్నట్లుగా పోలీసులకు గుర్తు తెలియని వ్యక్తి 100 ద్వారా సమాచారం అందిస్తే ఈ స్కాం వె లుగు చూడలేదని తెలిసింది. ఈ నేరానికి సూత్రధారి ≫7



# నేడు మళ్లీ ఇడి విచారణ

## ఉదయం 11గం.కు ఇడి కార్యాలయానికి వెళ్లనున్న కవిత

## విచారణపై స్టే కోరుతూ ఆమె వేసిన పిటిషన్‌ను తిరస్కరించిన సుప్రీంకోర్టు

## 24న పిటిషన్ విచారణకు సమ్మతి

### ఇడి తనను కావాలని వేధిస్తున్నదని కవిత ఆరోపణ

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) తనకు తాఖీ దులు ఇవ్వడంపై బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత బుధవారం నాడు సుప్రీం కోర్టులో అత్యవసర పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌లో కవిత ఈడీపై సంచలన ఆరోపణలు చేశారు. విచారణ సందర్భంగా థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తుందని ఆమె తెలిపారు. ఈ నేపథ్యంలో గురువారం తనను విచారించడంపై స్టే ఇవ్వాలని కవితకోరారు. దీనిపై అత్యవసరంగా విచారించేందుకు నిరాకరించిన సుప్రీం ధర్మాసనం ఈనెల 24వ తేదీన విచారణ చేబడతామని తెలిపింది. దీంతో పాటు గురువారం నాడు క విత విచారణపై స్టే ఇచ్చేందుకు నిరాకరించింది. మరోవైపు కవిత విచారణకు ఢిల్లీలో ఈడీ అధికారులు ఏర్పాట్లు చేయసాగారు. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో తన విచారణను నిలుపుదల చేయాలని కోరుతు సిఎం కెసిఆర్ తనయ, బిఆర్ఎస్ ఎంఎల్‌సి కవిత సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఒక మహిళను విచారించేందుకు ఢిల్లీలోని కార్యాలయానికి పిలవడం చట్టపరంగా చెల్లదని ఆమె తన పిటిషన్‌లో తెలిపారు. గురువారం విచారణ వుండగా దాని కి ఒక్కరోజు ముందు కవిత సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేస్తూ సిఆర్‌పిసి 160 సెక్షన్ ప్రకారం ఒక మహిళను ఈడీ కానీ మరేదైనా దర్యాప్తు సంస్థకానీ తమ కార్యాలయానికి పిలిపించి విచారించడం చట్ట ప్రకారం చెల్లదని, దర్యాప్తు సంస్థల అధికారులే ఇంటికి వచ్చి విచారించాలని, అలా కుదరకుంటే వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విచారించాలని ఆమె కోరారు. అయితే దీనికి విరుద్ధంగా ఈడీ అధికారులు తనను కార్యాలయానికి పిలిపించి గంటల తరబడి విచారించడం సరైన విధానం కాదని ఆమె వెల్లడించారు. ఇక విచారణ సమయంలో తన సెల్‌ఫోన్‌ను ముందస్తు సమాచారం లేకుండా బలవంతంగా జప్తు చేశారని, ఇది కూడా సరైన పద్ధతి కాదని ఆమె తెలిపారు. విచారణ సమయంలో ఇతరులతో కలిపి తనను విచారిస్తామని చెప్పిన ఈడీ అధికారులు తనను ఒక్కదానినే విచారించారని కవిత సుప్రీం కోర్టు ≫2

### ఆరు గంటలు పైగా బుచ్చిబాబు, పిళ్లై విచారణ

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో కేంద్ర దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) వి చారణను మరింత వేగవంతం చేసింది. ఈ కేసులో నిందితులుగా వున్న హైదరాబాద్ వాస్తవ్యులు అరుణ్ ≫2



బుధవారం చిల్పూర్ మండలంలో మీడియాతో ఎమ్మెల్యే రాజయ్య

## కంటతడి పెట్టిన రాజయ్య

**జనగామ, ప్రభాతవార్త:** రాజకీయంగా దెబ్బకొట్టేందుకు కొంతమంది లేనిపోని ఆరోపణలు చేస్తున్నారంటూ స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్య కంటతడి పెట్టారు. మహిళను అడ్డుపెట్టుకుని రాజకీయాలు చేస్తున్నారంటూ ఇటీవల జరిగిన నవ్య ఆరోపణలను ఉద్దేశించి ఆయన ఘాటు వ్యాఖ్యలు చేశారు. తనను నేరుగా ఎదుర్కోలేక రాజకీయాలు ≫2

## రాష్ట్ర వ్యాప్తంగా ఐటి దాడులు

### ఒకేసారి 40 చోట్ల తనిఖీలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి15:** రాష్ట్ర వ్యాప్తంగా మరోసారి ఐటీ సోదాలు కలకలం రేపాయి. క్రిస్టియన్ మిషనరీలతో పాటు.. పలు సంస్థల్లో అధికారులు తనిఖీలు జరుపుతున్నారు. ఏకకాలంలో 40 చోట్ల దాడులు నిర్వహిస్తున్నారు. అల్వాల్, పటాన్‌చెరు,కీసర, జీడిమెట్ల, బొల్లారం,సికింద్రాబాద్, మెదక్, వరంగల్ సహా పలు ప్రాంతాల్లో సోదాలు జరుపుతున్నారు. తెల్లవారుజామున 3 గంటల నుంచి 20 బృందాలుగా విడిపోయిన ఐటీ అధికారులు తనిఖీల్లో పాల్గొంటున్నారు. బాల వికాసకు సంబంధించిన క్రిస్టియన్ మిషనరీలతో పాటు పలు సంస్థల్లో ఆదాయపన్నుశాఖ అధికారులు సోదాలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. ఈ సంస్థకు సంబంధించి ఆర్థిక లావాదేవీలు, పన్ను ఎగవేతకు సంబంధించి పక్కా ఆధారాలతో.. పెద్దఎత్తున దాడులు చేపట్టినట్లు సమాచారం. జంట నగరాల్లోని కీసర, ఘట్‌కేసర్, మల్కాజ్‌గిరి సహా 40 ప్రాంతాల్లో అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ క్రమంలోనే సికింద్రాబాద్ అల్వాల్‌లోని సాజిజాన్ అనే వ్యక్తి నివాసంలో ఐటీ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. ఉదయం నుంచి ఆయన నివాసంలో సోదాలు జరుపుతున్నారు. బాల వికాస అనే క్రిస్టియన్ మిషనరీకి.. జాన్ అనే వ్యక్తి కీలకంగా ఉన్నట్లు సమాచారం. ఇందులో భాగంగానే సంస్థకు చెందినడాక్యుమెంట్లను ఆస్తులను ≫2

## అధికార లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు

3లో

# మోడీకి ఆస్కార్ తథ్యం



బుధవారం కామారెడ్డి సభలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

## ఆయనకు ఉత్తమ నటుడు అవార్డు వస్తుంది

## 55 యేళ్లు పాలించి ఏమీ చేయని కాంగ్రెస్

### మూడోసారి కెసిఆర్‌ను సిఎం చేయాలి: కామారెడ్డి సభలో మంత్రి కెటిఆర్

**కామారెడ్డి, మార్చి 15, ప్రభాతవార్త:** మనదేశంలో అద్భుతమైన నటనను ప్రదర్శిస్తున్న ప్రధాని మోడీని ఆస్కార్‌కు పంపిస్తే ఉత్తమ నటుడు అవార్డు తప్పని సరిగా వచ్చేదని మంత్రి కేటీఆర్ అన్నారు. దేశ సంపదను మిత్రుడు అదానీకి దోచిపెట్టి ఆయన నుంచి పార్టీకి చందాలు తీసుకుంటున్నారని ఆరోపించారు. కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండలంలోని నాగమడుగు ఎత్తిపోతల పథకానికి బుధవారం మంత్రి కేటీఆర్ శంకుస్థాపన చేశారు. అనంతరం మంజీరానదిపై నిర్మించిన వంతెనను ప్రారంభించి పిట్లంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభలో మాట్లాడారు. రాష్ట్ర విభజన జరిగినప్పుడు ఎన్నో హామీలు ఇచ్చారని, కాజీపేటలో కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారంలో ఉక్కు కర్మాగారం వంటి హామీలను అమలు చేయలేకపోయారని ఆయన విమర్శించారు. హామీలు నెరవేర్చడం చేతకాని వారు రాష్ట్రంలో పర్యటించి ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని అన్నారు. కేంద్రం ప్రభుత్వం 70రూపాయలు ఉన్న పెట్రోలును115 రూపాయలు చేసిందని, గ్యాస్ సిలండర్ ధర నాలుగు వందల నుంచి ఏకంగా 12 వందల రూపాయలకు పెంచిందని చెప్పారు. అన్ని నిత్యావసర వస్తువుల ధరలు పెంచి పేదలపై భారం మోపిందని ఆయన విమర్శించారు. జన్‌ధన్ ఖాతాలు తెరిస్తే ధానాధన్ డబ్బులు వచ్చి పడతాయని మోసం చేశారని ఆయన అన్నారు. దేశానికి తీరని అన్యాయం చేస్తున్న మోడీ ఎవరికి దేవుడని మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. దేశ సంపద అంతా దోస్తుకు మాత్రమే సమర్పించినందుకు అదానీకి దేవుడు కావచ్చని, తెలంగాణ ప్రజలకు కాదని ఆయన అన్నారు. తెలంగాణకు పట్టిన దరిద్రం ఏదైనా ఉందంటే అది బిజెపి మాత్రమేనని ఆయన విమర్శించారు, మోడీకి, ఈడీకి భయపడే ప్రసక్తి లేదని, ఎవరు నీతిమంతులో. ఎవరు అవినీతిపరులో ప్రజాక్షేత్రంలో త్వరలో జరిగే ఎన్నికల్లో ప్రజలే తీర్పు చెబుతారని అన్నారు. ఎన్నికలు వస్తే చాలు కాంగ్రెస్, బిజెపి నేతలు తెలంగాణ పర్యటనలకువస్తారని, ఓట్లు వేయాలని ప్రాధేయపడుతుంటారని విమర్శించారు. భారతీయ జనతాపార్టీ, కాంగ్రెస్‌ల వైఖరి సరిగ్గా లేదని దుయ్యబెట్టారు. బిజెపి తెలంగాణకు పట్టిన శని, దరిద్రం అంటూ ఘాటు ≫2



బుధవారం న్యూఢిల్లీలో ఇడి కార్యాలయానికి ర్యాలీగా వెళ్తూ మీడియాతో మాట్లాడిన కాంగ్రెస్ అధ్యక్షుడు ఖర్గే

# మూకుమ్మడిగా ఢిల్లీలో భారీ ర్యాలీ

## పార్లమెంటు నుంచి ఇడి వద్దకు తరలిన 16 విపక్షాల ఎంపీలు

### అదానీ గ్రూపుపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్

### పోలీసులు మధ్యలో అడ్డుకోవడంతో ఫిర్యాదును మెయిల్ చేసిన నేతలు

**న్యూఢిల్లీ, మార్చి 15:** దేశంలోని ప్రధాన ప్రతిపక్ష రాజకీయ పార్టీలన్నీ సమిష్టిగా ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ వద్దకు ర్యాలీతీసాయి. బుధవారం ఇడి డైరెక్టరేట్ కార్యాలయం వరకూ ర్యాలీతీసిన విపక్ష నేతలు ఆదాని గ్రూపుపై విచారణచేపట్టాలని డిమాండ్‌చేసాయి. అవినీతి విధానాలు, మనీలాండరింగ్, డొల్లకంపెనీలతో అవకతవకలపై సమగ్ర విచారణచేపట్టాలనికోరాయి. ఇడి డైరెక్టర్ ఎస్‌కె మిశ్రాకు పంపించిన ఇమెయిల్‌లో పార్టీల నాయకులు దర్యాప్తుసంస్థ తన పరిధిని కుచించుకోకూడదని, అలాగే పరిధిని అతిక్రమించడం కూడా మంచిదికాదన్నారు.కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, జెడియు, ఎస్ఎస్‌యుబిటి, ఆర్జెడి, డిఎంకె, ≫2

# ఛలో రాజ్‌భవన్ ఉద్రిక్తం




బుధవారం చలో రాజ్‌భవన్ ఆందోళనలో భట్టి తదితరులు

## సిఎల్‌పినేత భట్టి సహా పలువురు నేతల అరెస్టు

**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** దేశ వ్యాప్త సంచలనం సృష్టించిన ఆదానీ షేర్ల కుంభకోణంలో ప్రజా సంపద ఆవిరి అయ్యాయని, ఈ విషయంలో సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని, పార్లమెంటరీ కమిటీ వేసి విచారణ చేయాలని డిమాండ్ చేస్తూ ఏఐసిసి ఇచ్చిన పిలుపుమేరకు టిపిసిసి ఆధ్వర్యంలో నిర్వహించిన ఛలోరాజ్‌భవన్ ముట్టడి ఉద్రిక్తకు దారితీసింది. ఉదయం 10గంటల నుంచి గాంధీభవన్ నుంచి బయలు దేరిన నేతలను పోలీసులు అరెస్టు చేశారు. మరికొందరి నేతలను హౌజ్ అరెస్టులు చేశారు. గాంధీభవన్ నుంచి కాంగ్రెస్ కార్యకర్తలు భారీ ప్రదర్శనగా బయలు దేరారు. ఈ సందర్భంగా ఖైరతాబాద్ చౌరాస్తాకు చేరుకోగానే పోలీసులు అడ్డుకున్నారు. వందలాది మంది పోలీసులు మోహరించి, రాజ్‌భవన్ వైపు వెళ్లకుండా భారీకేడ్లు పెట్టి అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిఎల్‌పి నేత భట్టి విక్రమార్కఓ పాటు ఏఐసిసి సెక్రటరీ నదీమ్ జావిద్, రోహిత్ చదరి, పిసిసి ఉపాధ్యక్షులు మల్లురవి, రోహిన్‌రెడ్డి, చామలకిరణ్‌రెడ్డి, అనిల్‌యాదవ్, వెంకట్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శివసేనారెడ్డి, వినోద్‌రెడ్డిలను ఖైరతాబాద్ చౌరాస్తా వద్ద అరెస్టు చేసి గోషామహల్‌పోలీసులు స్టేషన్‌కు తరలించగా, అనంతరం వారిని పంజాగుట్ట పోలీస్టుస్టేషన్‌కు తరలించగా, మాజీ మంత్రి పొన్నాల లక్ష్మయ్యను సైతం పంజాగుట్ట పోలీసు స్టేషన్‌కు ≫2



హైదరాబాద్‌లోని ఓ పరీక్షా కేంద్రం వద్ద విద్యార్థులు

# ప్రశాంతంగా ఇంటర్ పరీక్షలు

### ఒక్క నిమిషం నిబంధన అమలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,మార్చి15:** రాష్ట్ర వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా కొనసాగాయి. బుధవారం ప్రారంభమైన పరీక్షలు.. ఏప్రిల్4 వరకుజరగనున్నాయి. తెలంగాణ వ్యాప్తంగా ఇందుకోసం 1473 పరీక్ష కేంద్రాలను ఇంటర్‌బోర్డు ఏర్పాటు చేసింది.పరీక్షకు గంట ముందే విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు చేరుకున్నారు. దీంతో ఎగ్జామ్స్ సెంటర్ల వద్ద సందడి వాతావరణం నెలకొంది. తమ హాల్ టికెట్ నెంటర్లను చూసుకున్న వారు లోపలికి వెళ్లారు. వారిని క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పరీక్ష కేంద్రంలోకి అనుమతించారు. కొన్ని చోట్ల ప్రైవేట్ సంస్థల చిరునామాలు గందరగోళంగా ఉండటంతో ఆయా సెంటర్ల వద్దకు చేరుకునేందుకు విద్యార్థులు ఇబ్బంది పడాల్సి వచ్చింది. మరికొన్ని చోట్ల ట్రాఫిక్ సమస్యల విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఒక నిమిషం నిబంధన ఉండటంతో ఆలస్యంగా వచ్చిన విద్యార్థులు పరుగులు పెట్టారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండటంతో... పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. మరికొన్ని చోట్ల నిమిషం నిబంధనల వల్ల ఆలస్యంగా వచ్చిన కొందరువిద్యార్థులను అధికారులుపరీక్షకు అనుమతించలేదు. ≫2

## ఇదోరకం బ్యాంకు దా'రుణం'!

# తండ్రి అప్పుకోసం కొడుకు ఇంటిపై దాడి



ఇంటి తలుపులను తీసుకెళ్తున్న సిబ్బంది

### వస్తువుల జప్తునకు యత్నం

### డిసిసిబి అధికారుల నిర్వాకం

### విడియో వైరలవడంతో దౌర్జన్యం వెలుగులోకి వచ్చిన వైనం

**గూడూరు, మార్చి 15, ప్రభాతవార్త:** బ్యాంకు నుండి తండ్రి తీసుకున్న అప్పుతీర్చడం లేదంటూ కొడుకు ఇంటిపై సదరు బ్యాంకు అధికారులు దాడిచేసి హంగామా చేసిన సంఘటన గూడూరు మండలంలో ఆలస్యంగా వెలుగు చూసింది. ఇంట్లోవస్తువులు, ఇంటి తలుపులుజప్తు చేసేందుకు బ్యాంకు సిబ్బంది ప్రయత్నిస్తున్న దృశ్యాలను వీడియో తీసిన కొందరు మూడు రోజుల తర్వాత దానిని సోషల్ మీడియాలో పోస్టుచేయడంతో విషయం వైరల్ అయింది. బ్యాంకు అధికారుల వెంట వెళ్లిన కొందరు ≫2

## బండి సంజయ్‌పై 18న విచారణకు కమిషన్ అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి15:** బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్‌పై విచారణను ఆయన వినతిమేరకు ఈనెల 18వ తేదీకి అనుమతిస్తున్నట్లు తెలంగాణరాష్ట్ర మహిళా కమిషన్ ప్రకటించింది. బిఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితపై చేసిన అనుచిత వ్యాఖ్యలను సుమోటోగా స్వీకరించిన రాష్ట్ర మహిళాకమిషన్ బండి సంజయ్‌కు నోటీసులు జారీ చేసిన విషయం విదితమే. మార్చి 15న కమిషన్ కార్యాలయంలో వ్యక్తిగతంగా విచారణకు హాజరు కావాలని ఆదేశించగా తనకు పార్లమెంట్ సమావేశాల నేపథ్యంలో 15వ తేదీన కమిషన్ ఎదుట హాజరుకాలేనని, ఈనెల 18న కమిషన్ చైర్‌పర్సన్ సూచించిన సమయానికి హాజరు అవుతానని బండి సంజయ్ లేఖలో అభ్యర్థించగా కమిషన్ అందుకు సానుకూలంగా స్పందించి 18న ఉదయం 11 గంటలకు హాజరు కావాలని సూచించింది. 18న హాజరు కాలేకపోతే తదుపరి చర్యలు తీసుకుంటామని నోటీసు ద్వారా మహిళా కమిషన్ హెచ్చరించింది.

## తెలంగాణ మోడల్‌ను అమలు చేయండి

### మహారాష్ట్ర అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రకాశ్ దాదా డిమాండ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి15:** మహారాష్ట్రలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని ఆ రాష్ట్ర అసెంబ్లీలో సీనియర్ ఎమ్మెల్యే ప్రకాశ్ దాదా సోలంకి డిమాండ్ చేశారు. మహారాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ప్రకాశ్‌దాదా మాట్లాడుతూ రాష్ట్రం సర్‌ప్లస్ అవుతుంది అనే మాటలు ఆపండి,వాస్తవాలు తెలుసుకుని మాట్లాడండి, కొత్తగా ఏర్పడ్డతెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతిని గమనించండి. ఏదయినా సరే రైతులకు ఇవ్వాలనే తపన ఉండాలె.మంచి చేయాలనే సంకల్పముండాలె. అందుకు తెలంగాణ ఒక ఉదాహరణ. ఆరాష్ట్రం మోడల్ అమలు చేయండి అని ప్రకాశ్ దాదా డిమాండ్ చేశారు. తెలంగాణప్రభుత్వం ఆరాష్ట్ర రైతులకు ఎకరాకు సంవత్సరానికి రూ. 10వేల పెట్టుబడిసాయాన్ని అందిస్తున్నది అని గుర్తుచేశారు. అంతేకాదు పండించిన ప్రతి గింజనూ అక్కడ ప్రభుత్వమే కొనుగోలు చేస్తున్నది. ఎవరైనా రైతు చనిపోతే రూ.5లక్షల బీమాను అందిస్తున్నది. అది తెలంగాణ మోడల్. మహారాష్ట్ర ప్రభుత్వం కూడా వాటిని అమలుచేయవచ్చు. ధరలు లేక తీవ్రంగా నష్టపోతున్న ఉల్లి రైతులను ఆదుకోవచ్చు. కాకపోతే అందుకు మనస్సుండాలి అని ప్రకాశ్ దాదాపు అన్నారు.



బుధవారం హైదరాబాద్‌లో విజయరామారావు అంత్యక్రియలు అధికార లాంఛనాలతో జరిగిన దృశ్యం

## అధికార లాంఛనాలతో విజయరామారావు అంత్యక్రియలు

**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** మాజీ మంత్రి ,సిబిఐ మాజీ డైరెక్టర్ విజయరామారావు అంత్యక్రియలు బుధవారం హైదరాబాద్ జూబ్లీహిల్స్ మహాప్రస్థానంలో అధికారిక లాంఛనాలతో పూర్తయ్యాయి. విజయరామారావు కుమారుడు ఆయన చితికి నిప్పుఅంటించి అంత్యక్రియలు పూర్తిచేశారు. అంతకుముందు గౌరవ సూచికంగా పోలీసులు గాల్లోకి కాల్పులు జరిపి గౌరవ వందనం సమర్పించారు. ఈసందర్భంగా పోలీసులు విజయరామారావు పార్థివ దేహం వద్ద పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. ఈసందర్భంగా రాష్ట్ర పంచాయితీ రాజ్ ,గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి కుటుంబసభ్యులను పరామర్శించి ఓదార్చారు. విజయరామారావు ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతాపాన్ని, సానుభూతిని తెలిపారు. ఈసందర్భంగా విజయరామారావుతో తనకున్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. నిజాయతీగల ఆధికారి మంచి పరిపాలనా దక్షకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మెన్ ప్రకాశ్, మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి ,దైవజ్ఞ శర్మ, కుటుంబసభ్యులు, బంధువులు పాల్గొన్నారు.

## కేరళ అసెంబ్లీ నుంచి ప్రతిపక్ష ఎమ్మెల్యేల బలవంతపు తరలింపు, నలుగురికి గాయాలు



**తిరువనంతపురం, మార్చి 15:** బుధవారం కేరళ అసెంబ్లీలో గందరగోళ పరిస్థితి ఏర్పడింది. స్పీకర్ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టిన ప్రతిపక్ష యుడిఎఫ్ ఎమ్మెల్యేలను పోలీసులు బలవంతంగా తరలించారు. భద్రతా సిబ్బంది వారిని తీసుకెళ్లిన తీరును అసెంబ్లీలో కాంగ్రెస్ పక్షం నేత విడి సతీషన్ తప్పు పట్టారు. ఆ సందర్భంగా నలుగురు ఎమ్మెల్యేలు గాయపడ్డారని ఆయన తెలిపారు. మహిళా ఎమ్మెల్యేల పట్ల భద్రతా సిబ్బంది(మహిళా సిబ్బంది) దురుసుగా ప్రవర్తించారని ఆయన విమర్శించారు. కొచ్చి డంప్‌యార్డ్‌లో జరిగిన అగ్ని ప్రమాదంతోపాటు మహిళల భద్రతలాంటి అంశాలపై మంగళ, బుధవారాల్లో కాంగ్రెస్ నేతృత్వంలోని యుడిఎఫ్ సభ్యులు అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీర్మానాలపై చర్చకు స్పీకర్ అనుమతించలేదు. అందుకు నిరసనగా యుడిఎఫ్ ఎమ్మెల్యేలు స్పీకర్ ఆఫీస్ ముందు ధర్నా చేపట్టారు. ప్రభుత్వ వ్యతిరేక నినాదా లిచ్చారు. ముఖ్యమంత్రి విజయన్ ఆదేశాలమేరకు స్పీకర్ వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. స్పీకర్‌కార్యాలయం వద్ద ఆందోళన చేపట్టిన ఎమ్మెల్యేలను భద్రతా సిబ్బంది బలవంతంగా తరలించిన దృశ్యాలు వైరల్ అయ్యాయి.

## కేంద్ర సాయుధదళాల్లో 85వేల ఖాళీలు

### రాజ్యసభలో హోంమంత్రి నిత్యానందరాయ్ వెల్లడి



**న్యూఢిల్లీ, మార్చి 15:** కేంద్ర సాయుధ దళాల్లోని ఆరువిభాగాల్లో ఇప్పటివరకూ 84,866 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, సిఆర్‌పిఎఫ్, బిఎస్ఎఫ్ వంటి వాటితో కూడా ఖాళీలున్నట్లు రాజ్యసభకు హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద్‌రాయ్ తెలిపారు. మొత్తం 10,05,520 మంది సిబ్బంది మంజూరు కాగా ఇప్పటికీ 85 వేలమంది వరకూ ఖాళీలు భర్తీచేయాల్సి ఉందని తెలిపారు. ఇందుకు సంబంధించి 31,785 మంది సిబ్బందిని సిఎపిఎఫ్‌లలో గడచిన ఐదునెలల్లో నియామకాలు జరిపినట్లు తెలిపారు. కేంద్రసాయుధ పోలీస్ దళాల్లో రిటైర్‌మెంట్లు, రాజీనామాలు, పదోన్నతులు, మరణాలు, కొత్తగా వచ్చిన బెటాలియన్లు, కొత్త పోస్టులసృష్టి వంటి వాటితో సిబ్బంది సంఖ్య అనూహ్యంగాపెరుగుతోందన్నారు. ఈ ఏడాది జనవరి ఒకటవ తేదీనాటికి 29,283 ఖాళీలు సిఆర్‌పిఎఫ్‌లో ఉంటే బిఎస్ఎఫ్‌లో 19,987 ఖాళీలు, సిఐఎస్ఎఫ్‌లో 19,475 ఖాళీలు, ఎస్ఎస్‌బిలో 8273, ఐటిబిపిలో 4142, అస్సాం రైఫిల్స్‌లో 3706 పోస్టుల ఖాళీలున్నట్లు ఆయన రాజ్యసభలో లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. అలాగే ఈ ఏడాదిజనవరినాటికి 247 పోస్టుల వైద్యులు, 2354 పోస్టుల నర్సులు, ఇతర వైద్య వృత్తినిపుణుల పోస్టులు కూడా ఈ సాయుధదళాల్లోఖాళీగా ఉన్నట్లు తెలిపారు.

# లీక్‌లపై విచారణ ముమ్మరం

### రికార్డులు తనిఖీ చేసిన సిట్

### నిందితుల బ్యాంకు ఖాతాల పరిశీలన

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన టిఎస్‌పిఎస్‌సి పరీక్ష ప్రశ్నా పత్రాల లీకేజి స్కాంలో సిట్ అధికారులు విచారణ ముమ్మరం చేశారు. ఈ కేసును విచారించేందుకు ఏర్పాటైన సిట్‌కు నేతృత్వం వహిస్తున్న నగర అదనపు పోలీసు కమిషనర్ (సిట్ అండ్ క్రైం) ఏ.ఆర్ శ్రీనివాస్ బుధవారం నాడు పబ్లిక్ స ర్వీస్ కమిషన్ కార్యాలయాన్ని సందర్శించి అక్కడి రికార్డులను తనిఖీ చేశారు. దీంతో పాటు ప్రశ్నా పత్రాలు లీక్ అయిన కంప్యూటర్లను కూడా పరిశీలించారు. కార్యాల యంలోని అధికారులు, సిబ్బందితో మాట్లాడి స్కాంకు సంబంధించిన వివరాలను సేకరించారు. ఈ స్కాం ఎప్పుడు మొదలయ్యింది? ఎలా మొదలయ్యింది? ఎలా వెలుగు చూసింది? నిందితులు ఎలా పట్టుబడ్డారు? వారి వద్ద పట్టుబడ్డ సామాగ్రి వివరాలు ఏమిటీ ? అనే అంశాలను కూడా సేకరించారు. కమిషన్ కా ర్యాలయంలో రెండు గంటలకు పైగా వున్న సిట్ అధికారులు, ఈ కేసులో నిందితులుగా వున్న వారి పూర్తి వివరాలను సేకరించారు. అంతకు ముందు మంగళవారం రాత్రి సిట్ అధికారులు బేగంబజార్ పోలీసు స్టేషన్‌కు వెళ్లి ఈ కేసుకు సంబంధించి నమోదైన ఎఫ్ఐఆర్‌ను తీసుకోవడంతో పాటు నిందితుల వాంగ్మూలాల వివరాలు, కోర్టుకు సమర్పించిన నిందితుల రిమాండు రిపోర్టును తీసుకున్నారు. మరోవైపు ఈ కేసులో నిందితులుగా వున్న తొమ్మిది మంది బ్యాంకు ఖాతాలను సిట్ అధికారులు బుధవారం నాడు పరిశీలించారు. నిందితుల బ్యాంకుల ఖాతాలలో వున్న నగదు నిలువలను గుర్తించి వాటిని నిలిపి వేయాలని బ్యాంకు అధికారులను కోరారు. మరో వైపు ఈ కేసులో తొమ్మిది మంది నిందితులను పది రోజుల పాటు కస్టడీకి ఇవ్వాలని పోలీసులు దాఖలు చేసిన పిటిషన్‌పై నాంపల్లి కోర్టు విచారణను గురువారానికి వాయిదా వేసింది. నిందితుల కస్టడీపై కోర్టు గురువారం తన నిర్ణయాన్ని ప్రకటించనుంది.

# లీకేజిపై సిట్టింగ్ జడ్జితో విచారించాలి

### బాధ్యత వహిస్తూ సిఎం కెసిఆర్, కమిషన్ రాజీనామా చేయాలి

### నిరుద్యోగ జెఎసి రౌండ్‌టేబుల్ సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల డిమాండ్



**హైదరాబాద్, మార్చి 15,ప్రభాతవార్త:** టిఎస్‌పిఎస్సీ పరీక్షల పేపర్‌లీకేజీలపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ఈలీకేజీకి బాధ్యత వహిస్తూ సిఎం కెసిఆర్, పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ రాజీనామా చేయాలని వివిధరాజకీయ పార్టీల నేతలు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో టిఎస్‌పిఎస్‌సిలో జరిగిన అవకతవకలపై రౌండ్‌టేబుల్ నిర్వహించారు. దీనికి మాజీ ఐఎఎస్ అధికారి అకునూరి మురళి, టిఎస్‌పిఎస్సీ మాజీ సభ్యులు విఠల్, ప్రొఫెసర్ కోదండరాం,ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెరుకు సుధాకర్, అద్దంకి దయాకర్, కొండా విశ్వేశ్వర్‌రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రూప్1 ప్రిమిలినరీ పరీక్షతో సహా ఇటీవల టిఎస్‌పిఎస్సీ నిర్వహించిన అన్నిపరీక్షలను రద్దు చేసి తిరిగి నిర్వహించాలన్నారు. గత రిక్రూట్మెంట్‌లో కూడా అభ్యర్థులు తీవ్ర అనుమానాలు లేవనెత్తుతున్నారు కావున వాటన్నింటిపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. టిఎస్‌పిఎస్సీ మాజీ సభ్యులు విఠల్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్ర చరిత్ర లోనూ పేపర్ లీకేజీ జరిగిన సందర్భం లేదని తెలంగాణ ప్రభుత్వంలో మాజీ సభ్యుడిగా చేసినందుకు సిగ్గుపడుతున్నానన్నారు. పబ్లిక్ సర్వీస్ కమిషన్ రాజ్యాంగ బద్ద సంస్థ అని చైర్మన్‌కు గోప్యత ఉంచే బాధ్యత ఉందన్నారు. కమిషన్ నిబంధనల ప్రకారం కాన్ఫిడెన్షియల్ సెక్షన్‌లోకి ఎవరూ వెళ్లడానికి వీలు ఉండదని ..కమిషన్ చైర్మన్‌కు మాత్రమే ఆఅధికారం ఉంటుందన్నారు. ఆయన విధులు రెండో వ్యక్తికి కూడా తెలియకుండా ఉంటాయన్నారు. అలాంటిది గోప్యతగా ఉంచాల్సిన పత్రాలను సెక్షన్ ఆఫీసర్ కంప్యూటర్‌లో ఎలా ఉన్నాయని ఆయన ప్రశ్నించారు. కమిషన్ చైర్మన్ 30లక్షల మంది నిరుద్యోగుల జీవితాలతో చలగాటం ఆడుతున్నారని నమ్మినవారు మోసం చేశారని మాట్లాడటం దురదృష్టకరమన్నారు. మారుమూల ప్రాం తంలోని స్థానిక పోలీసుల చెప్పే వరకు అధికారులు దాన్ని గుర్తించకపోవడం వారినిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి మాట్లాడుతూ 40ఏళ్ల రాజకీయ జీవితంలో ఎన్నడూ ఇలాంటి లీక్‌లు వినలేదన్నారు. కెసిఆర్, కెటిఆర్, కమిషన్‌చైర్మన్ జనార్ధన్‌రెడ్డిలు పేపర్‌లీక్ తీవ్రతను పరిగణలోకి తీసుకోవడం లేదని ఇంత జరిగా ప్రభుత్వంలో చలనం రావడం లేదన్నారు. దీనికిపై సిఎంకెసిఆర్,మంత్రులు ఎందుకు మాట్లాడటంలేదో తెలపాలన్నారు.

# చెన్నూరు కోసం రూ.1600 కోట్లతో ఎత్తిపోతల పథకం

### తెలంగాణ పథకాలు కాపీ కొడుతున్న కేంద్రం

### దేశం మొత్తంలో వరి పంట తెలంగాణలోనే అత్యధికం

### అభివృద్ధిని చూసి కేసిఆర్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి

### చెన్నూర్ బహిరంగ సభలో మంత్రి హరీష్ రావు

**ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రం అభివృద్దిలో దూసుకుపోతుంది. తెలంగాణ పథకాలు కాపీ కొట్టి కేంద్రం అమలు చేస్తుంది. తెలంగాణ ఆచరిస్తుంటే, దేశం రాష్ట్రాన్ని అనుసరిస్తుందని ఈ తరుణంలో మనకు సమాధులు తవ్వేటోడు కావాల...? పునాదులు వేసెటోల్లు కావాలా..? అంటూ చెన్నూర్ ప్రజలను ఉద్దేశించి రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావు అన్నారు. చెన్నూరు నియోజకవర్గాలలో దేవాదాయశాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యుడు బాల్క సుమన్‌తో కలిసి ఆయన పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్, భాజపాపై హరీష్ రావు విమర్శలు గుప్పించారు.ఖఛత్తీస్ ఘడ్" పాలన తెస్తామని రేవంత్ రెడ్డి అంటున్నారు. ఆ రాష్ట్ర పాలన తెలంగాణకు అవసరం లేదు. ఛత్తీస్ ఘడ్ నుంచి వేలాది మంది ఇక్కడికి వలస వస్తున్నారు. తెలంగాణ ప్రజలు మరోచోటికి వలస వెళ్లాల్సిన పరిస్థితి వద్దు. మరోవైపు తెలంగాణ పథకాలనే కేంద్రం కాపీ కొడుతుంది. భాజపా నేతలు సీబీఐ, ఈడీ, ఐటీని నమ్ముకున్నారు. ప్రశ్నించిన వారిపై దర్యాప్తు సంస్థలతో దాడి చేయిస్తున్నారని ఆయన ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పార్టీ వాళ్ళు చెప్పే ఛత్తీస్‌ఘడ్ పాలనంటే 2వేల ఫించన్ 5వందలైతదని అన్నారు. చెన్నూరు దశ దిశ మారుతోందన్న మంత్రి చెన్నూరులో రూ.1600 కోట్లతో లక్ష ఎకరాలకు నీరందించే ఎత్తిపోతల పథకం కూడా మంజూరైందని తెలిపారు. దీనికి సంబంధించి టెండర్లు పూర్తయ్యాయని, త్వరలో సీఎం కేసిఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన చేసి పనులు ప్రారంభిస్తాం" అని తెలిపారు.



అభివృద్ధికార్యక్రమాలను ప్రారంభిస్తున్న మంత్రులు హరీష్‌రావు, ఇంద్రకరణ్ రెడ్డి

చెన్నూరు నియోజకవర్గంలో దేవాదాయ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి, ప్రభుత్వ విప్, చెన్నూర్ శాసన సభ్యుడు బాల్క సుమన్‌తో కలిసి నీటి పారుదల, ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీష్ రావులు అభివృద్ది పనులను బుధవారం ప్రారంభించారు.

ఈ సందర్భంగా మంచిర్యాల జిల్లాలోని ఇందారం వద్ద రూ.37 కోట్లతో రోడ్ ప్లై ఓవర్ బ్రిడ్జి అభివృద్ధి కార్యక్రమం రూ.22 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, రూ3 కోట్లతో స్టేడియం, రూ.4 కోట్లతో బస్ డిపో, రూ.18 కోట్లతో బట్టర్ ప్లై లైట్లు, నస్పూర్‌లో రూ.3.50 కోట్లతో ఔషధ గిడ్డంగి, మంచిర్యాల జిల్లా జైపూర్, భీమారం, చెన్నూర్ మండల్లాలో రూ.210 కోట్ల విలువైన 30 అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చెన్నూర్‌లో 100 పడకల ఆసుపత్రి ,గ్రంథాలయాలు, వీధిలైట్ల ఏర్పాటునుఆయన ప్రారంభించారు.ఇలాచెప్పుకుంటూ పోతే మొత్తం రూ.210కోట్లతో 30 అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.

# కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని 35 వేల ఓట్ల తొలగింపు అక్రమం

### బోర్డు పరిధిలోని ప్రజల రాజ్యాంగ హక్కులను హరించడమే

### దేశంలో ఎక్కడా లేని విధంగా బోర్డు పరిధిలో ఐదు సంవత్సరాలలో ఓటర్ల సంఖ్య తగ్గింది

### ఓటర్ల జాబితాలో తొలగించిన వారిని చేర్చాలంటూ కేంద్ర రక్షణ శాఖమంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌కు లేఖ రాసిన మంత్రి కె.తారకరామారావు



**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** కంటోన్మెంట్ పరిధిలో తొలగించిన 35వేల ఓటర్ల పేర్లను తిరిగి జాబితాలో చేర్చాలని ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం సానుకూలంగా నిర్ణయం తీసుకోవాలని పురపాలక శాఖ మంత్రి, బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.తారకరామారావు కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాసారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్ పరిధిలో ఉన్న 35వేల పౌరుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి అక్రమంగా తొలగించారని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌కు బుధవారం రాసిన లేఖలో మంత్రి పేర్కొన్నారు. కంటోన్మెంట్ పరిధిలో రక్షణ శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూమిలో అక్రమంగా నివసిస్తున్నారన్న అర్థం లేని కారణంగా, అర్హత కలిగిన వారిని కూడా ఓటర్ల జాబితా నుంచి తొలగించాని తెలిపారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుంచి 75 సంవత్సరాలుగా కంటోన్మెంట్ బోర్డు పరిధిలో శాశ్వతంగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న కుటుంబాల హక్కులకు భంగం కలిగించేలా, అక్రమంగా, రాజ్యాంగ వ్యతిరేకంగా ఓట్ల తొలగింపు కార్యక్రమం జరిగిందని మంత్రి ఆరోపించారు. తొలగించిన ఓటర్లకు కానీ, వారి కుటుంబాలకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా ఓటర్ల జాబితా నుంచి తొలగించారన్నారు. భారతదేశ పౌరులుగా తెలంగాణ రాష్ట్రంలో శాశ్వతంగా నివాసముంటున్న వీరి ఉనికిని ప్రశ్నార్థకంగా చేసేలా, వారికి రాజ్యాంగం కలిగించిన ఓటు హక్కును దూరంచేయడం అక్రమం అన్నారు. కంటోన్మెంట్ బోర్డుకు, విద్యుత్ శాఖకు, వాటర్ సప్లై శాఖకు బాధ్యతగా కలిగిన పౌరులుగా దశాబ్దాలుగా వీరు పన్నులు, బిల్లులను చెల్లిస్తున్నారన్నారు. వీరు గతంలోనూ కంటోన్మెంట్ బోర్డు ఎన్నికల్లో శాసనసభ పార్లమెంటు ఎన్నికల్లోనూ తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం కంటోన్మెంట్ బోర్డు వీరి హక్కులను హరించేలా ఏకపక్షంగా ఓటర్ల జాబితా నుంచి తొలగించిందన్నారు. అక్రమంగా నివాసం ఉంటున్న కంటోన్మెంట్ బోర్డు చెప్పిన కారణంగా సాహేతుకంగా లేదని కెటిఆర్ అన్నారు. ఇప్పటి వరకు దేశంలోని ఏ న్యాయస్థానం కానీ, స్వయంగా కంటోన్మెంట్ బోర్డు కానీ వీరు అక్రమంగా నివసిస్తున్నారని అధికారికంగా తేల్చలేదన్నారు. తొలగించిన ఓటర్లను అక్రమంగా నివాసం ఉంటున్నారని రుజువు చేయకుండానే నేరుగా వారిని ఓటర్ల జాబితా నుంచి తొలగించడం అన్యాయం అని కెటిఆర్ ప్రశ్నించారు. 2018లో 1,91,849 ఓటర్లు ఉంటే ఈ రోజు వారి సంఖ్య 1,31,722కు తగ్గడం దురదృష్టకరం అన్నారు. సికింద్రాబాద్ చేపడుతున్న ఇలాంటి రాజ్యాంగ వ్యతిరేక చర్యల వలన భారతదేశంలో ఎక్కడా లేని విధంగా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో గత ఐదు సంవత్సరాలుగా ఓటర్ల జాబితాలోని పౌరుల సంఖ్య పెరగకుండా తగ్గిందన్నారు. ఇలాంటి అన్యాయమైన పరిస్థితులు సికింద్రాబాద్ కంటోన్మెంట్ బోర్డు పరిధిలో నెలకొన్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకుని 35 వేల మంది ఓటర్లకు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములయ్యే అవకాశాన్ని కల్పించాలని, వారిని తిరిగి ఓటర్ల జాబితాలో చేర్చాలని కెటిఆర్ కేంద్ర మంత్రికి విజ్ఞప్తి చేశారు.

# సిట్ కెసిఆర్ ఇంటి సంస్థ: కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** పేపరు లీకేజీపై సిబిఐతో విచారణ జరిపించాలని కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం సిఎల్‌పి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. పేపరు లీకేజీ విషయంలో సిట్‌తో కాదు సిబిఐతో విచారణ జరిపించాలన్నారు. సిట్ రాష్ట్ర ప్రభుత్వ సంస్థ అన్నారు.

పెద్దల హస్తం ఉందని, అందుకే సిబిఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. సిట్ కెసిఆర్ ఇంటి సంస్థ అన్నారు. సిఎం కెసిఆర్‌కి లిక్కర్ స్కాం మీదనే దృష్టి, కవితని ఎలా బయట పెట్టాలనే యావ అన్నారు. పేపరు లీక్ మీద ఎందుకు స్పందించరు. జనార్ధన్‌రెడ్డికి నైతికత ఉంటే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. జనార్ధన్‌రెడ్డి కుటుంబకి కాదు,నీకే సంబంధం ఉందన్నారు. టిఎస్‌పిఎస్‌సి సెక్రటరీ సెలవు మీద పోవాలని, సెక్రటరీ దగ్గర ఉద్యోగి లీక్ చేస్తే, సెక్రటరీ బాధ్యత వహించరా అంటూ ప్రశ్నించారు.



# జూబ్లీహిల్స్ సొసైటీ స్థలంలో నిర్మాణాలు చేపట్టొద్దు

### మెగాస్టార్ చిరంజీవికి హైకోర్టు ఆదేశాలు

**హైదరాబాద్, మార్చి 15, ప్రభాతవార్త:**జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీకి చెందిన స్థలంలో ఎలాంటి నిర్మాణాలు చేపట్టవద్దని మెగాస్టార్ చిరంజీవిని హైకోర్టు ఆదేశించింది. హౌసింగ్ సొసైటీకి చెందిన 595 చదరపు గజాల స్థలంలో ఏ విధమైన కట్టడాలు చేయరాదని ఈ మేరకు ధర్మాసనం మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చింది. ఆ స్థలంలో ఇప్పుడున్నట్లుగా యధాతథ స్థితిని కొనసాగించాలని జస్టిస్ సీవీ భాస్కర్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ప్రజాపయోగ నిమిత్తం ఆ స్థలాన్ని వినియోగించాలని గతంలో గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు జూబ్లీహిల్స్ కోపరేటివ్ హౌసింగ్ సొసైటీ ఆ స్థలాన్ని అప్పగించింది. అదే 595 చదరపు గజాలను సినీ నటుడు చిరంజీవికి సొసైటీ కేటాయించడాన్ని శ్రీకాంత్‌బాబు, మరో ఇద్దరు హైకోర్టులో సవాల్ చేశారు. సీనియర్ అడ్వకేట్ దమ్మాలపాటి శ్రీనివాస్, లాయర్ రోహిత్ వాదిస్తూ చిరంజీవికి స్థలాన్ని ఇవ్వాని హౌసింగ్ సొసైటీ తీసుకున్న నిర్ణయానికి సంబంధించిన పత్రాలను తెప్పించుకోవాలని కోరారు. హౌసింగ్ సొసైటీ మేనేజింగ్ కమిటీ, వార్షిక సర్వసభ్య సమావేశాల ఆమోద రికార్డులను పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు అప్పగించిన 595 చదరపు గజాలను చిరంజీవికి విక్రయించడం చెల్లదని వాదనలు వినిపించారు. ఈ వాదనలు విన్న హైకోర్టు జూబ్లీహిల్స్ హౌసింగ్ సొసైటీ స్థలంలో నిర్మాణాలు చేపట్టరాదని చిరంజీవితో పాటు, మరి కొందరిని ఆదేశించింది. కౌంటర్ దాఖలు చేయాలని హౌసింగ్ సొసైటీ, చిరంజీవి, హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్‌కు హైకోర్టు ధర్మాసనం నోటీసులిచ్చింది. తదుపరి విచారణను ఏప్రిల్ 25వ తేదీకి వాయిదా వేస్తూ నిర్ణయం తీసుకుంది.



## మహిళా ప్రయాణికురాలిపై రైల్వే ఉద్యోగి దౌర్జన్యం

**బెంగళూరు, మార్చి 15:** నగరంలోని కెఆర్‌పురం రైల్వేస్టేషన్‌లో టిటిఇ ఒకరు మహిళాప్రయాణికురాలిపై దౌర్జన్యం చేయడాన్ని తోటి ప్రయాణికులు అడ్డగించారు. ఒక మహిళాప్రయాణికురాలిని టికెట్‌చూపించాలని పదేపదే అడుగుతూ పట్టుబట్టడంతో అప్పటికే ఒక టిటిఇకి టికెట్‌చూపించిన మహిళ ఆతడితో వాగ్వాదానికి దిగింది. నేను టికెట్ బుక్‌చేసుకునే వచ్చానని, మీరెందుకు నన్ను పదేపదే అడుగుతున్నారని, ఇప్పటికే ఒకరికి చూపించానని బదులిచ్చింది. అయినప్పటికీ సంబంధిత ఉద్యోగి టికెట్‌చూపించాలని టికెట్ తనిఖీ నా ఉద్యోగం అని చెపుతూ వచ్చారు. ఇతర ప్రయాణీకులు మహిళచుట్టూచేరి ఆమెకు మద్దతుగా నిలిచారు. ఈ యువతి ఒక్కరే ప్రయాణిస్తోందని, టిటిఇ ఆమెను వెంబడిస్తున్నట్లు ఒక ప్రయాణీకుడు తెలిపారు.తాను టికెట్ బుక్‌చేసుకున్నానని, మరొక టికెట్ కలెక్టర్‌కు చూపించానని చెప్పింది. అయితే ఈ రైల్వేఉద్యోగి ఆమెను కిందకు దించి టికెట్ చూపించి వెళ్లాలంటూ దౌర్జన్యంచేయడాన్ని తోటి ప్రయాణీకులు కూడా అడ్డగించారు. ఆమెను కిందికి దించి తనతో తీసుకెళ్లేప్రయత్నం చేయడంతో తోటి ప్రయాణీకులు అడ్డగించి చొక్కా పట్టుకుని లాక్కొనివచ్చారు. అయితే బాగా మద్యంసేవించిఉన్నట్లు కూడా వారు ఆరోపించారు. దీనితో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేరడంతో వాయవ్య రైల్వే అధికారులు అతడిని సస్పెండ్ చేసారు.

## అన్ని జిల్లాల్లో నవరాత్రి ఉత్సవాలు

### యుపి ప్రభుత్వం నిర్ణయం



**లక్నోమార్చి 15:** రాబోయే నవరాత్రి పండుగ, శ్రీరామ నవమి సందర్భంగా ఉత్తరప్రదేశ్‌లోని ప్రతి జిల్లాలో రామాయణ, దుర్గా సప్తశతి పారాయణాలను నిర్వహించాలని యోగి ఆదిత్యనాథ్ నిర్ణయించారు. ఈ కార్యక్రమాల కోసం ప్రభుత్వం ప్రతి జిల్లాకు రూ.లక్ష మొత్తాన్ని కేటాయించింది. ఈ మేరకు జిల్లాకు చెందిన జిల్లా మేజిస్ట్రేట్‌లు, డివిజనల్ కమీషనర్‌లకు లేఖలు కూడా రాసింది. నవరాత్రుల్లో యుపిలోని అన్ని శక్తిపీఠాలు, దేవాలయాలలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. జిల్లా, తహసీల్, బ్లాక్ స్థాయిలలో ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తుంది. మార్చి 21 నాటికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని భావిస్తున్నారు. కార్యక్రమాలు జరిగే ఆలయాల పేర్లు,చిరునామాలతోపాటు ఫోటోలు, ఫోన్ నంబర్లను సమర్పించాలని అధికారులను కోరారు. రాష్ట్రస్థాయిలో ఈ కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించడానికి ఇద్దరు నోడల్ అధికారులను కూడా నియమించారు. ఈ కార్యక్రమాలు మార్చి 22న ప్రారంభమై మార్చి 30న ముగుస్తాయి. తొమ్మిది రోజుల ఉత్సవాల సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాట్లకు సంబంధించి ఆలయ కమిటీలతో సమన్వయం చేసుకోవాలని జిల్లా పాలనాధికారులను ఆదేశించినట్లు సాంస్కృతిక శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మేష్రామ్ తెలిపారు. కోవిడ్-19 మహమ్మారికి ముందు చైత్ర మాసంలో నవరాత్రి కార్యక్రమాలు నిర్వహించామని అసిస్టెంట్ డైరెక్టర్ రంగభారతి తెలిపారు.

## వైసీపీ,టిడిపిలపై తెలంగాణ మంత్రి ప్రశాంత్‌రెడ్డి విమర్శలు

### బిఆర్ఎస్‌లో చేరిన ఏపీ నుంచి పలువురు నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,మార్చి15:** ఏపీలోని ప్రధాన రాజకీయ పార్టీలైన వైసీపీ, టిడిపిలపై తెలంగాణ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఏపీలో రాజకీయ పార్టీల పరిస్థితి చాలా విచిత్రంగా ఉందని అన్నారు. అధికారంలో ఉన్న వైసీపీ,ప్రధాన ప్రతిపక్షమైన టీడీపి రెండు పార్టీల మద్దతు మోడీకే ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ భవన్‌లో ఆంధ్రప్రదేశ్ నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి పలు చేరికలు జరిగాయి. కర్నూల్,నంద్యాల, ప్రకాశం జిల్లాల నుంచి నుంచి వచ్చిన నేతలకు బిఆర్ఎస్ కండువాను కప్పి ప్రశాంత్‌రెడ్డి ఆహ్వానించారు. ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షుడు తోట చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. ఈ సందర్భంగా మంత్రి వేముల మాట్లాడుతూ విశాఖ స్టీల్ ఫ్యాక్టరీని కేంద్ర ప్రభుత్వం అమ్మకానికి పెట్టినా ఏపీలో అడిగే పరిస్థితే లేదని విమర్శించారు. ఏపీలో కూడా ప్రజల పక్షాన పోరాడే కెసిఆర్ వంటి నాయకుడు అవసరమని చెప్పారు. కెసిఆర్ నాయకత్వం కావాలని ఏపీలో కూడా చాలా మంది కోరుకుంటున్నారని పేర్కొన్నారు. ఏపీలో అభివృద్ధి గురించి ఆలోచించే వారే లేరని... అక్కడ కులాల కొట్లాట తప్ప మరేమీ లేదని చెప్పారు. ఈ ఎనిమిది ఏళ్లలో ఏపీలో జరిగింది ఏమీ లేదని ఆరోపించారు. బిఆర్ఎస్‌లో చేరిన ఏపీ నేతల్లో కర్నూల్ కార్పొరేటర్ ముస్తాక్, ప్రకాశం రామాపురం సర్పంచ్ సాయితేజ్, .మాజీ ఎంపిటీసీలు సలీంబేగ్, వెంకటేశం,జెపిటీసీ మాజీ యూసుఫ్ బేగ్, కర్నూలు జిల్లా ఎంఆర్‌పిఎస్ అధ్యక్షురాలు రాధమ్మ తదితరులు ఉన్నారు.

## మహిళలంటే బిఆర్ఎస్‌కు గౌరవం లేదు

### జాతీయమహిళా కమిషన్‌కు ఫిర్యాదు చేసిన్నవైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల

**హైదరాబాద్, మార్చి 15 ప్రభాతవార్త:** రాష్ట్రంలో మహిళలు అంటే బిఆర్ఎస్ నేతలకు గౌరవం లేదని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల మండిపడ్డారు. బిఆర్ఎస్ నేతలు మహిళలపై అసభ్యకరంగా దూషించిన వీడియోలను మహిళా కమిషన్‌కు చూపించారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు
ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B), స్టేట్ రోడ్స్ & CRN: నిట్ నెం.1606/NLG/DCE(R)/EE-R/DEE-7/AEE/2022-23, తేదీ: 14.03.2023 ప్రకారం నల్లగొండ సర్కిల్‌లో 2022-23 నాన్ ప్లాన్ క్రింద 6రోడ్ పనులకు టెండర్లు కోరబడుతున్నవి. టెండర్ షెడ్యూల్స్ మరియు తదుపరి వివరాలను టెండరుదారులు tender.telangana.gov.in వద్ద డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. చివరి తేదీ: 23.03.2023 సా.4.00గం.లు.
సం/-. ఇంజనీర్-ఇన్-చీఫ్ (R&B) తరపున, స్టేట్ రోడ్స్ & CRN
DIPR.No. 3837-DP/CL/Advt/1/2022-23
తేదీ: 15.03.2023

శ్రీలక్ష్మీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం
మన్యముకొండ, మహబూబ్‌నగర్ జిల్లా
Coconut Tender ID:398677, ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు తేదీ:15.03.2023
1.కొబ్బరికాయలు అమ్ముకొను లైసెన్స్ హక్కు కొరకు www.tender.telangana.gov.in వెబ్‌సైట్ నందు చూసుకొనగలరు. 2. దేవాలయము నందు శ్రీనివాస సదనము నందు 18 గదులు, శ్రీరామసదనము నందు 10 గదులు ఒక్క సంవత్సరమునకు లీజు పద్ధతిన నిర్వహించుకొనుటకుగాను సీల్డ్ టెండర్ కోరడమైనది. టెండర్ షెడ్యూల్ చివరి తేదీ: 24.03.2023 సా.5 గం.ల వరకు. మిగతా వివరములకు దేవస్థానము కార్యాలయము నందు ఉ.10గం. నుండి సా.5 గం.ల వరకు సంప్రదించగలరు. వివరములకు: 9492000909/7981465529
వంశపారంపర్య ధర్మకర్త సం/-.సహాయ కమిషనర్ & కార్యనిర్వహణాధికారి
DIPR.No.13298-PP/CL/Advt/1/2022-23 తేదీ: 15.03.2023

